క్లుప్తంగా

క్షీరాభిషేకం

హుజూరాబాద్: పట్టణంలోని విద్యానగర్‌లో శుక్రవారం నియోజకవర్గ విశ్వకర్మ కుల సంఘాల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్లూరి విజయ్‌కుమార్ హాజరై మాట్లాడారు. విశ్వకర్మలకు రూ.లక్ష ఆర్థికసాయం అందజేస్తామన్న సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కులవృత్తులు చేసుకుంటున్న వారందరూ అభివృద్ధి చెందాలనే సంకల్పంతో ఆర్థిక సాయం చేస్తామని ప్రకటించిన కేసీఆర్ ఆదర్శప్రాయుడని పేర్కొన్నారు. అనంతరం ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో హుజూరాబాద్ నియోజకవర్గంలోని వివిధ మండలాల విశ్వకర్మ సంఘం నాయకులు చల్లూరి రఘుచారి, తాటికొండ శ్రీనివాస్, నందగిరి శ్రీనివాస్, రావులు రమణాచారి, శ్రీనివాసచారి, చల్లూరి సమ్మయ్య, సంజీవచారి, వేమునూరి శ్రీనివాస్, రాజు, ఎగ్గోజు నర్సింహాచారి, ఉమ్మడి వెంకటేశ్వర్లు, ఆర్ సురేందర్, రవీందర్, వీరాచారి, రవీందర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరం విజయవంతం

వీణవంక: మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో కంటి వెలుగు శిబిరం విజయవంతమైందని సర్పంచ్ గంగాడి సౌజన్యతిరుపతిరెడ్డి అన్నారు. శుక్రవారం కంటి వెలుగు శిబిరం ముగింపు సందర్భంగా వైద్యులు, సిబ్బందిని ఘనంగా సన్మానించారు. పేదల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, కంటి వెలుగు కార్యక్రమం ద్వారా చాలా మందికి లబ్ధి చేకూరిందని తెలిపారు.

కంటి వెలుగు శిబిరానికి స్పందన

హుజూరాబాద్: మున్సిపల్ పరిధి 3వ వార్డులోని ప్రతాపవాడ ప్రైమరీ స్కూల్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరానికి ప్రజల నుంచి స్పందన లభించింది. శిబిరంలో కంటి పరీక్షల అనంతరం మందులు అందజేశారు. అర్హులు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్థానిక కౌన్సిలర్ మక్కపెల్లి కుమార్‌యాదవ్ కోరారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ శ్యామ్ ప్రసాద్, డాక్టర్ మనోచిత్ర, ఎంపీవో పవిత్ర, సీసీ కో ఆర్డినేటర్ కె. సదానందం, మున్సిపల్ హెల్త్ అసిస్టెంట్ ఎం. కిషన్ రావు, అంగన్‌వాడీ టీచర్ జి. సంధ్య, మున్సిపల్, ఆరోగ్యశాఖ, మెప్మా సిబ్బంది, ఆశ కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

యోగాతో మానసిక ప్రశాంతత



పోస్టర్ ఆవిష్కరిస్తున్న రాధిక, తదితరులు

హుజూరాబాద్: యోగాతో మానసిక ప్రశాంతత లభిస్తుందని మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో శ్రీరామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యోగా మహోత్సవాల పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... 24, 25, 26వ తేదీల్లో స్థానిక హైస్కూల్ క్రీడా మైదానంలో యోగా మహోత్సవాన్ని నిర్వహిస్తున్నారని, కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, హార్ట్‌ఫుల్ నెస్ సెంటర్ కో–ఆర్డినేటర్ శ్రీనివాస్, వలంటీర్లు రాం కృష్ణారెడ్డి, సుధాకర్, వెంకటేష్, పర్శురాం, మున్సిపల్ హెల్త్ అసిస్టెంట్ కిషన్‌రావు, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ వినయ్ పాల్గొన్నారు.

ఆరోగ్యలక్ష్మి సద్వినియోగం చేసుకోవాలి

చొప్పదండి: రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో జవేరియా, ఎంపీపీ చిలుక రవీందర్ కోరారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో ఎంపీపీ అధ్యక్షతన జన ఆరోగ్య సమితి సమావేశం నిర్వహించారు. ఆరోగ్య మహిళ, ఆరోగ్య లక్ష్మి, గర్భిణులకు న్యూట్రిషన్ కిట్లు, కంటి వెలుగు శిబిరాలు వంటి కార్యక్రమాలను ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైద్యాధికారి రమాదేవి, రాజేశ్, ప్రేమ్‌సాగర్, రమణారావు, సీహెచ్‌వో ప్రసాద్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీలకు రాగిజావ పంపిణీ



రాగిజావ అందిస్తున్న సేవా సమితి సభ్యులు

రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామంలో శుక్రవారం ఉపాధి హామీ కూలీలకు శ్రీ లక్ష్మీనరసింహస్వామి స్వచ్ఛంద సేవా సమితి ఆధ్వర్యంలో రాగిజావ పంపిణీ చేశారు. ఎండ నుంచి రక్షణకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సేవా సమితి సభ్యులు దాసరి కనకయ్య, దాసరి రవిశాస్త్రి, దాసరి మహేష్, వడ్లూరి సిద్ధూ, సంపత్, మల్లేశం, ఫీల్డ్ అసిస్టెంట్ రాజు పలువురు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుకు సై

- సాధారణ వ్యవసాయ పంటలకు స్వస్తి పలుకుతున్న రైతులు
- సబ్సిడీపై డ్రిప్, మొక్కలు అందిస్తున్న హార్టికల్చర్‌శాఖ
- అంతర పంటలసాగుతో అదనపు ఆదాయం



ఇందుర్తి గ్రామంలో ఓ రైతుసాగు చేస్తున్న ఆయిల్‌పామ్



చిగురుమామిడిలో ఆయిల్‌పామ్ నర్సరీ

చిగురుమామిడి: మండలంలోని ఆయా గ్రామాల్లో రైతులు వరి, మొక్కజొన్న, ఇతర పంటల కంటే ఆయిల్‌పామ్ సాగుపైనే ఆసక్తి కనబరుస్తున్నారు. తక్కువ నీరు, అతి తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం వచ్చే ఆయిల్‌పామ్ సాగుకే మొగ్గు చూపుతున్నారు. మండలంలో 17 గ్రామాలకు గాను 8 గ్రామాలకు చెందిన రైతులు 250 ఎకరాల్లో మొక్కలు నాటేందుకు రైతుల వాటాధనం కింద డీడీలు చెల్లించారు. ఇప్పటివరకు డీడీలు చెల్లించగా 100 ఎకరాల్లో రైతులు ఆయిల్‌పామ్ ప్లాంటేషన్ చేశారు.

నాలుగేళ్ల తర్వాత ఆదాయం

ఎకరం ఆయిల్‌పామ్ సాగుచేస్తున్న రైతులకు రూ.2,100 మొక్కల సంరక్షణకు, మరో రూ. 2,100 అంతర పంటల సాగుకోసం ఎరువులకు సబ్సిడీగా హార్టికల్చర్ శాఖ నుంచి చెల్లిస్తున్నారు. పంటసాగుచేసిన రైతులకు నాలుగేళ్ల వరకు ఎలాంటి ఆదాయం రాదు. నాలుగు సంవత్సరాల పాటు మొక్కల మధ్య అంతర పంటలు పత్తి, శనగ, వేరుశనగ, అలసంద, మొక్కజొన్న సాగు చేసుకొని ఆదాయం పొందవచ్చు. అంతర పంటల సాగుకు అయ్యే పెట్టుబడి ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుంది. ఒక ఆయిల్‌పామ్ మొక్క ఖరీదు రూ.198 కాగా అందులో రూ.178 రూపాయలను ప్రభుత్వం భరించగా రైతు కేవలం రూ.20 చెల్లించాల్సి ఉంటుంది. 250 ఎకరాల్లో సాగుకు రైతులు మొక్కకు ఇరువై రూపాయల చొప్పున డీడీలు చెల్లించారు.

సబ్సిడీపై డ్రిప్, మొక్కలు

ఆయిల్‌పామ్ సాగు చేసే రైతులకు సరిపడా డ్రిప్‌ను సబ్సిడీపై హార్టికల్చర్ శాఖ అందిస్తోంది. ఎస్సీ, ఎస్టీ రైతులకు వందశాతం సబ్సిడీతో అందిస్తోంది. సాధారణ పంటలకు పెట్టుబడి పెట్టలేక మండలంలోని బొమ్మనపల్లి, ఉల్లంపల్లి, నవాబుపేట్, ఇందుర్తి, చిగురుమామిడి, చిన్నముల్కనూర్, ముదిమాణిక్యం, లంబాడిపల్లి గ్రామాల రైతులు విసిగిపోయారు. అధిక పెట్టుబడులు పెట్టినప్పటికీ అనుకున్న స్థాయిలో ఆదాయం రాకపోవడంతో అప్పుల్లో కూరుకుపోతున్నారు. ఆయిల్‌పామ్ సాగు చేస్తున్న రైతులకు నాలుగు సంవత్సరాల తర్వాత ఆదాయం అధిక మొత్తంలో వస్తుంది. హెక్టార్ సాగుచేస్తే 25 నుంచి 30 టన్నుల దిగుబడి వస్తుంది. సంవత్సరంలో నాలుగు నుంచి ఐదుసార్లు దిగుబడి వస్తుంది. ఒక పంటకు లక్ష నుంచి లక్షన్నర ఆదాయం సమకూరే అవకాశం ఉందని భావించిన రైతులు సాధారణ పంటల సాగుకు స్వస్తి చెప్పడం విశేషం. చిగురుమామిడి సమీపంలో ఏర్పాటు చేసిన లోహియా ఎడిబుల్ కంపెనీ ఆయిల్‌పామ్ నర్సరీ నుంచి రైతులకు మొక్కలను సరఫరా చేస్తున్నారు. మండలంతో పాటు ఇతర మండలాలకు సైతం ఇక్కడి నుంచే మొక్కలు సరఫరా చేస్తున్నారు.

రెండెకరాల్లో సాగుచేస్తున్నా



సాధారణ పంటల సాగుతో విసిగిపోయాను. పెట్టుబడి ఎక్కువ ఆదాయం తక్కువ. దీంతో సరైన దిగుబడి లేక ఏటా అప్పులు పెరుగుతున్న దృష్ట్యా ఆయిల్‌పామ్ సాగుచేస్తే లాభదాయకంగా ఉంటుందని భావించి రెండు ఎకరాల్లో సాగుచేస్తున్నా. అధికారులు సబ్సిడీ కింద డ్రిప్, అంతర పంటల సాగు కోసం డబ్బులు కూడా ఇస్తున్నారు.

– బుర్కి రాజయ్య, రైతు, ఇందుర్తి

వరిసాగుతో నష్టపోయాను



వరిసాగు బంద్ చేసి ఏకంగా ఏడెకరాల్లో ఆయిల్‌పామ్ మొక్కలు నాటాను. ఆదాయం బాగా వస్తుందని అధికారులు చెప్పడంతో సాగుచేశాను. డ్రిప్ ఫిట్‌చేసి నీరు అందిస్తున్నా. సమయానుకూలంగా ఎరువులు వేస్తూ మొక్కలను సంరక్షిస్తున్నా. వరి వేసి చాలా నష్టపోయాను, కనీసం పెట్టుబడి కూడా రాని రోజులున్నాయి.

– కాటం మల్లారెడ్డి, రైతు, లంబాడిపల్లి

స్పందన లభిస్తోంది



ఆయిల్‌పామ్ సాగుకు రైతుల నుంచి స్పందన లభిస్తోంది. ఇప్పటివరకు వంద ఎకరాల్లో మొక్కలు నాటించాం, మరో 150 ఎకరాల్లో నాటాల్సి ఉంది. సాధారణ పంటల కంటే ఆయిల్‌పామ్ సాగుతో పెట్టుబడి లేకుండా రైతుల ఆదాయం రెట్టింపు అయ్యే అవకాశం ఉంది. 200 ఎకరాల్లో సాగు లక్ష్యంగా పెట్టుకున్నాం.

– బుర్ర మంజువాణి, హార్టికల్చర్‌శాఖ అధికారి, చిగురుమామిడి

బీఎస్పీ పట్టణ కమిటీ



బీఎస్పీ నూతన కమిటీ సభ్యులు

జమ్మికుంట: బీఎస్పీ జమ్మికుంట పట్టణ కమిటీని హుజురాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి మారపల్లి మొగిలయ్య ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్నుకున్నారు. పట్టణ గౌరవ అధ్యక్షుడిగా ఒగ్గు రమేశ్, పట్టణ అధ్యక్షుడిగా కర్ణకంటి దయానంద్, ఉపాధ్యక్షుడిగా మహ్మద్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శిగా వడ్లూరి రమేశ్, కార్యదర్శిగా ఉప్పుల శివకుమార్, కోశాధికారిగా సమ్మయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈకార్యక్రమంలో బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షుడిగా వేణు

హుజూరాబాద్: ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడిగా హుజూరాబాద్ పట్టణానికి చెందిన సిరిపాటి వేణును ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని ఎస్సీ 57 ఉపకులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు బైరి వెంకటేశం శుక్రవారం తెలిపారు. ఈసందర్భంగా వేణు మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని పథకాల్లో ఎస్సీల్లోని ఉపకులాలు అన్యాయానికి గురవుతున్నాయని, మొదటి విడత దళితబంధులో ఉపకులాలు ఒక శాతం కూడా లబ్ధి పొందలేదని మాల, మాదిగలకు మాత్రమే దక్కాయన్నారు. అత్యంత వెనుకబడిన మూచి, చిందు, హోలియా, దాసరి, నేతగాని, మాల జంగం, బుడగ జంగం, సమగర, బైండ్ల, డెక్కలి, కోసంగి, జాగరిచా అయ్యవారులైనా తదితర ఉపకులాలకు రెండో విడత దళితబంధులో 40% కేటాయించాలన్నారు.

ప్రపంచ మేధావి బీఆర్ అంబేడ్కర్

- ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



గంగాధర: మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవిశంకర్

గంగాధర: తెలంగాణ రాష్ట్రం ప్రపంచ మేధావి, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే ఏర్పడిందని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. మండలంలోని హిమ్మత్‌నగర్ గ్రామంలో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని శుక్రవారం ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం హైమాస్ట్ లైట్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.... దేశంలో ఎక్కడా లేని విధంగా హైదరాబాద్‌లో 125 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదేనని, యువత సన్మార్గంలో పయనిస్తూ ఉన్నత స్థాయిలో రాణించాలని సూచించారు. నూతన సచివాలయానికి అంబేడ్కర్ పేరు పెట్టామని, పార్లమెంట్‌కు సైతం పెట్టాలన్నారు. కార్యక్రమంలో సర్పంచు చంద్రయ్య, ఎంపీటీసీ ద్యావ మధుసుధన్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే, సీఎంకు కృతజ్ఞతలు

మండలంలోని 33 గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న వీఆర్‌ఏలు శుక్రవారం ఎమ్మెల్యేను కలిశారు. ప్రభుత్వం తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయడం పట్ల ఎమ్మెల్యే, సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఎమ్మెల్యేను కలిసి సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని కోరామని వీఆర్ఏలు పేర్కొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన..

రామడుగు: కొండగట్టు దేవస్థానం ధర్మకర్తలుగా రెండోసారి అవకాశం కల్పించడంతో సభ్యులు శుక్రవారం గంగాధర మండలం బూరుగుపల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు దాసరి రాజేందర్ రెడ్డి, ఉప్పుల గంగాధర్, జున్న సురేందర్, బొట్ల సతీష్, పొన్నాల లింగాగౌడ్, నరసయ్య, మాధవ రెడ్డి, కవిత పలువురు పాల్గొన్నారు.

గణేశ్‌నగర్‌లో ప్రత్యేక వైద్య శిబిరం



చిన్నారులకు పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

హుజూరాబాద్: మున్సిపాలిటీ పరిధిలోని గణేశ్‌నగర్ కాలనీలో రాష్ట్రీయ బాల్య స్వస్థ్య కార్యక్రమం (ఆర్బీఎస్) ఆధ్వర్యంలో డాక్టర్ జి. అనురాగరేఖ, వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించగా స్థానికుల నుంచి విశేష స్పందన లభించింది. 18 ఏళ్లలో పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి అనారోగ్య సమస్యలను గుర్తించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సమస్య తీవ్రంగా ఉన్న పిల్లలను గుర్తించి కరీంనగర్‌లోని డీఈఐసీకి రెఫర్ చేసి మెరుగైన వైద్యం అందించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం శారద, అంగన్‌వాడీ టీచర్ కె.అంజలి, ఆశా కార్యకర్త తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని తుమ్మనపల్లి గ్రామంలో రాష్ట్రీయ బాలస్వస్థ్య ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా పిల్లలకు ఆరోగ్య పరీక్షలను నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ ఎ. సరిత చిన్నారులకు పరీక్షలు చేసి పలు సూచనలు చేశారు. దంత, చర్మ సమస్యలు, పౌష్టికాహార లోపం, వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల వివరించారు. అనంతరం ఆరోగ్య పర్యవేక్షకుడు రమేష్ వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. సర్పంచ్ ప్రతాపరెడ్డి, ఆర్బీఎస్కే ఫార్మాసిస్టు ఎస్ రమాదేవి, ఏఎన్ఎమ్ సుధ, కవిత ఆశా వర్కర్లు పద్మ, మంజుల అంగన్‌వాడీ టీచర్ సరోజన పాల్గొన్నారు.

ధర్నా విజయవంతం చేయండి

గన్నేరువరం: గౌరెల పెంపకందారుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు 22న కలెక్టర్ కార్యాలయం ఎదుట చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జీల ఎల్లయ్యయాదవ్, మండల అధ్యక్షుడు మీసం రాములు యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలకేంద్రంలో మాట్లాడారు. రెండో విడుత గొర్రెల కోసం గొర్రెలకాపర్లు ఐదేళ్లుగా ఎదురుచూస్తున్నారని, ఎన్నికల ఉన్నచోటనే పంపిణీ చేస్తూ ప్రభుత్వ మభ్యపెడుతోందని విమర్శించారు. గొర్రెల కొనుగోలుకు సంబంధించి నగదును లబ్ధిదారుడి అకౌంట్‌లోని బదిలీ చేస్తే నచ్చిన చోట కొనుగోలు చేసుకుంటారని తెలిపారు. యాభై ఏళ్లు నిండిన వారికి నెలకు రూ. 5 వేల పింఛన్ ఇవ్వాలని కోరారు. సమావేశంలో మండల కార్యదర్శి సంపత్ యాదవ్, ప్రశాంత్‌యాదవ్, కనకయ్య, లక్ష్మీరాజం, కొమురయ్య, గెల్లు కనకయ్య, కాల్వ రాకేశ్, కాల్వ కనకయ్య, కాల్వ సంతోష్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

ఆలయ నిర్మాణానికి విరాళం



జమ్మికుంట: విరాళం అందిస్తున్న దాతలు

జమ్మికుంట: మండలంలోని మాచనపల్లి గ్రామంలోని పోచమ్మతల్లి ఆలయ నిర్మాణానికి దాతలు శుక్రవారం విరాళం అందజేశారు. గ్రామానికి చెందిన పులిట రవి రూ.25,116, నూనె రాజయ్య రూ.10,016 అందించారు. ఈసందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు మాట్లాడుతూ... దాతలు ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు బొజ్జం తిరుపతి రెడ్డి, పర్లపల్లి రమేష్, పర్లపల్లి నాగరాజు, పోతరాజు కుమారస్వామి, పర్లపల్లి అశోక్, భిక్షపతి, బోళవేని ఎర్రయ్య, సుదర్శన్, మాచనపల్లి తిరుపతి, రాంరెడ్డి, ఐలయ్య, కొంరయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

గన్నేరువరం: మండలంలోని మైలారం గ్రామంలో శ్రీరేణుకఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి విరాళాల సేకరణ చేపట్టారు. శుక్రవారం బీఆర్ఎస్ జిల్లా నాయకుడు తోట కోటేశ్వర్ ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని ఆదర్శ గ్రూప్ అధినేతను సంప్రదించగా భూర్గు వినయ్‌కుమార్ రూ.లక్ష విరాళం అందజేశారని తెలిపారు. విరాళంతో ఆలయ స్వాగత కమాన్, గుడిలో స్టీల్ రెయిలింగ్ ఏర్పాటు చేయనున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

ఆర్ఆర్ఆర్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి



మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్

జమ్మికుంట: మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డుల్లో ఆర్ఆర్ఆర్(రెడ్యూస్, రీయూజ్, రీసైకిల్) కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయంలో ఆర్పీలతో సమావేశం నిర్వహించారు. పాత బట్టలు, వస్తువులు, బొమ్మలు, ప్రజల వద్ద సేకరించి లేని వారికి ఇస్తే ఉపయోగపడుతాయని, మిగిలిన వస్తువులను రీసైకిల్ చేసి కంపెనీలకు పంపించడం జరుగుతుందన్నారు. తాత్కాలిక ఆర్ఆర్ఆర్ సెంటర్ ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సదానందం, ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

చెత్తాచెదారం తొలగింపు

మున్సిపల్ పరిధి కొత్తపల్లి 18వ వార్డులో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా మురుగుకాల్వల్లోని చెత్తాచెదారం తొలగింపు పనులను మున్సిపల్ కమిషనర్ బి. శ్రీనివాస్ శుక్రవారం పరిశీలించారు. శానిటేషన్ ప్రత్యేక డ్రైవ్ చేపడుతున్నామని, ప్రజల విజ్ఞప్తుల మేరకు పనులు నిర్వహిస్తున్నామని అన్నారు. వార్డులోని ఎస్ఆర్ఎస్పీ కెనాల్‌లోని చెత్తను పారిశుధ్య సిబ్బంది తొలగించారు. పట్టణ పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొద్దుల రవీందర్, సిబ్బంది పాల్గొన్నారు.

చొప్పదండిలో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్



పారిశుధ్య కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న గుర్రం నీరజ

చొప్పదండి: పట్టణంలోని ఒకటి, రెండో వార్డుల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ శుక్రవారం ప్రారంభించారు. అన్నివార్డుల్లో చెత్త తొలగింపు, తదితర కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్, మేనేజర్ ప్రశాంత్ కుమార్, కౌన్సిలర్లు కొట్టె అశోక్, మాదూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో జీలుగ విత్తనాలు

చిగురుమామిడి: మండల కేంద్రంలోని డీసీఎంఎస్ కార్యాలయంలో జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయాధికారి కె. రంజిత్‌కుమార్ తెలిపారు. శుక్రవారం చిగురుమామిడిలో మాట్లాడారు. వానాకాలంలో వరినాటు వేసే 40 రోజుల ముందు జీలుగ విత్తనాలు చల్లి కలియదున్నితే మొలకెత్తుతాయని, 30 కిలోల బస్తాకు రూ.840 చెల్లించి పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్ ప్రతులను ఆయా గ్రామాల ఏఈవోలకు అందించి పొందాలన్నారు. 30 కిలోల విత్తనాలు హెక్టార్ పొలానికి సరిపోతాయని, ఐదుటన్నుల పశువుల ఎరువుతో సమానమన్నారు. అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మత్స్య సహకార సొసైటీల చైర్మన్‌కు సన్మానం



సన్మానిస్తున్న ఉదయానందన్‌రెడ్డి

వీణవంక: రాష్ట్ర మత్స్య సహకార సొసైటీల చైర్మన్, వీణవంక గ్రామానికి చెందిన పిట్టల రవీందర్ శుక్రవారం హైదరాబాద్‌లో ఇదే గ్రామానికి చెందిన ట్యూరిటో, యప్ టీవీ సీఈవో, ఫౌండర్ పాడి ఉదయానందన్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. రవీందర్‌ను శాలువాతో ఉదయానందన్‌రెడ్డి సన్మానించి అభినందించారు. మా ఇంటి కానుకలో భాగంగా హుజూరాబాద్ మండలం జూపాక గ్రామానికి చెందిన ఇల్లందుల ఐలయ్య–స్వరూప దంపతుల కూతురు వివాహానికి ఉదయానందన్‌రెడ్డి రూ.10వేల ఆర్థిక సాయం అందించగా ఆయన అనుచరులు వివాహిత కుటుంబ సభ్యులకు నగదు అందించారు. కార్యక్రమంలో కేతిరి ఇంద్రసేనారెడ్డి, వెన్నంపల్లి నారాయణ, మంతెన శ్రీధర్, దాసారపు లోకేశ్, వంశీకృష్ణ, పస్తం కుమారస్వామి, తాళ్లపల్లి కుమారస్వామి, సిరిగిరి రాజశేఖర్, సంతోష్ తదితరులు ఉన్నారు.

మొలంగూర్ ఖిల్లా సందర్శన



మాట్లాడుతున్న విజయ్‌రావు

శంకరపట్నం: మండలంలోని మొలంగూర్‌ఖిల్లాను శుక్రవారం పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్.ఎన్.విజయ్‌రావు సందర్శించారు. ఖిల్లా చరిత్ర, దూద్‌బావి ప్రాముఖ్యతను కారోబార్ మొగిలిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాచాపూర్ గ్రామాన్ని సందర్శించారు. నర్సరీ, కంపోస్టుషెడ్డు, వైకుంఠధామం పరిశీలించారు. మురికి కాలువలు శుభ్రం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజయ్య, ఉపసర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, డీపీవో వీరబుచ్చయ్య, ఎంపీడీవో బషీరొద్దీన్, ఎస్‌బీఎం కోఆర్డినేటర్ రమేశ్, పంచాయితీ కార్యదర్శి గంగాజమున, నర్సయ్య, సమ్ము రాజేశ్వర్ ఉన్నారు.

చిగురుమామిడి మండలంలో..

చిగురుమామిడి: మండలంలోని లంబాడిపల్లి గ్రామాన్ని విజయ్‌రావు, డీపీవో వీరబుచ్చయ్యతో కలిసి సందర్శించారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా గ్రామంలో పలు వార్డులు సందర్శించారు. తడి, పొడి చెత్తను వేరుచేసి కంపోస్టు ఎరువును తయారు చేయాలని సూచించారు. గ్రామం చాలా పరిశుభ్రంగా ఉందని, గ్రామ పంచాయతీ పాలకవర్గం తీసుకుంటున్న చర్యలు బాగున్నాయని ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. ఎంపీపీ కొత్త వినీతశ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ నాగెల్లి వకుళలక్ష్మారెడ్డి, వైస్ ఎంపీపీ రాజిరెడ్డి, ఎంపీడీఓ ఎం నర్సయ్య, ఎంపీవో శ్రవణ్‌కుమార్, ఉపసర్పంచ్ సత్యనారాయణరెడ్డి, కార్యదర్శి శ్రవణ్ పలువురు ఉన్నారు.

పారిశుధ్యంపై దృష్టి సారించాలి

సైదాపూర్: గ్రామాలతో పాటు మారుమూల గ్రామాలు పంచాయతీలుగా ఏర్పడిన తండాల్లో కూడా పారిశుధ్యంపై దృష్టి సారించాలని విజయ్‌రావు సూచించారు. మండలంలోని రాయికల్ తండాల్లో పర్యటించారు. కార్యక్రమంలో డీపీవో వీరబుచ్చయ్య, స్వచ్ఛ భారత్ కోఆర్డినేటర్ రమేష్, ఎంపీడీవో పద్మావతి, సర్పంచ్ అక్షయ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న డీఆర్‌డీవో

మానకొండూర్: స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా మండలంలోని గట్టుదుద్దెనపల్లి, శంషాబాద్, వన్నారం గ్రామాల్లో శానిటేషన్, ఉపాధిహామీ, సెగ్రిగేషన్ షెడ్, నర్సరీ, శ్మశానవాటిక పలు అభివృద్ధి పనులను డీఆర్‌డీవో శ్రీలత పరిశీలించారు. మురుగుకాలువలు శుభ్రంగా ఉంచాలని, నర్సరీల్లోని మొక్కలకు ఎప్పటికప్పుడు నీటిని అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు, కార్యదర్శులు తార, బాబు,ప్రసూన పాల్గొన్నారు.

శంకరపట్నం మండలంలో...

శంకరపట్నం: మండంలోని తాడికల్, ఆముదాలపల్లి, రాజాపూర్ గ్రామాల్లో చెరువు, కుంటల్లో చేపడుతున్న ఉపాధిహామీ పనులను శుక్రవారం అడిషనల్ డీఆర్‌డీవో సంధ్యారాణి పరిశీలించారు. కూలీల సమస్యలను అడిగితెలుసుకున్నారు. ఆమె వెంట ఏపీవో శారద, ఫీల్డ్ అసిస్టెంట్ సత్యం ఉన్నారు.

అధికారులతో జెడ్పీసీఈవో సమావేశం

మానకొండూర్‌రూరల్: మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గస్థాయి మండలాధికారులతో శుక్రవారం జెడ్పీసీఈవో ప్రియాంక అధికారులతో సమావేశం నిర్వహించారు. బూత్‌లెవల్ అధికారుల పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఓటరు నమోదు ప్రక్రియను సక్రమంగా జరిగేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు.

పల్లె దవాఖానాకు భూమిపూజ

సైదాపూర్: మండలంలోని వెన్నంపల్లిలో పల్లె దవాఖానా నూతన భవనానికి నిధులు మంజూరు కావడంతో జెడ్పీ వైస్ చైర్మన్ గోపాల్‌రావు శుక్రవారం భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి, సర్పంచులు పద్మ, రాములు, పాపయ్య, వార్డుసభ్యులు, గ్రామస్తులు ఉన్నారు.